## వ్యర్థాలు తరలించరూ!



భువనగిరి-నవభూమి:పట్టణ పారిశుధ్యం ప్రధాన లక్ష్యంగా అన్ని మునిసిపాలిటీలలో వం దరోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈమేరకు భువనగిరి మునిసిపాలిటీలో కూడా ప్రతీరోజు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మురుగు కాల్వల్లో పూడికతీత, అడ్డంకిగా ఉన్న చెట్లకొమ్మల నరికివేత, బస్తీలలో పేరుకుపోయిన వ్యర్థాల తరలింపు, మలేరి యా నియంత్రణ పేరిట దోమల నివారణకు మురుగు నీటి గుంతలలో ఆయిల్ బాల్స్ కూడా వేస్తున్నారు. వర్షాకా లం సమీపిస్తున్నందున వరద, మురుగు నీటి కాల్వల్లో పూడికతీతకు సుమారు రూ.10లక్షలతో టెండర్ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు పనులు కూడా అప్పగించారు. ఇంతవర కు బాగానే ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం 100రోజుల ప్రచారానికి తగినట్టుగా అమలు కావడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మురుగు కాల్వలు తదితర ప్రాంతాల్లో తొలగించిన పిచ్చి మొక్కలు, నరికిన చెట్ల కొమ్మలు, మురు గు కాల్వల నుంచి తీసిన పూడిక తరలించడంలో చూపుతు న్న అలసత్వం ఆయా ప్రాంతాల్లో నూతన సమస్యలకు కారణమవుతున్నాయి. దుర్గంధంతోపాటు గాలులకు పరిస ర ప్రాంతాల్లోని జనావాసాల మధ్యకు చేరుతున్నాయి. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వాహనదారుల కళ్లలో పడుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇప్పటికైనా వంద రోజుల ప్రణాళికను సమగ్రంగా, చిత్తశుద్ధిగా అమలు చేయాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి రైతులు హాజరవ్వాలి: మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల జూన్ 16 నవభూమి** :వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గోపాల్ దీన్నే, బొల్లారం రైతు వేదికలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ యూనిట్లను ప్రారంభిస్తారని ఈ కార్యక్రమానికి రైతులు హాజరవ్వాలని మండల వ్యవసాయ అధికారి డాగేశ్వర్ గౌడ్ అన్నారు. రుతుపవనాలు ముందుగానే రావడంతో రైతులు పంటలను శాస్త్రీయ పద్ధతిలో పండించుకోవాలని, తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు రావడానికి రైతులు పంట మార్పిడి చేసుకోవాలని అన్నారు.

## భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన దేదీప్య



**వీపనగండ్ల జూన్ 16 నవభూమి** :తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సంస్థల కళాకారుల సమాఖ్య హైదరాబాద్ సంస్థ ద్వారా కళామాతి వేదిక త్యాగరాయ గానసభ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో వీపనగండ్ల గ్రామానికి చెందిన దేదీప్య భరతనాట్యంలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిందని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవస్థాపకులు వైయస్ శర్మ, ప్రధాన కార్యదర్శి సుప్రియ హాజరయ్యారు. త్యాగరాయ గాన సభ వేదికలు శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భరతనాట్య విభాగంలో వీపనగండ్ల మండల కేంద్రం చెందిన దయ్యపు దేదీప్య అద్భుత ప్రదర్శన కనబరిచి నిర్వాహకుల నుండి మెమొంటో అందుకున్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**సిరిసిల్ల జూన్ 15 నవభూమి బ్యూరో** :జిల్లా సమీకృత కార్యాలయ భవనం (కలెక్టరేట్) లో సోమవారం నాడు (16.06.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు వివిధ సమస్యలపై వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావద్దని విజ్ఞప్తి చేశారు.పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా సోమవారం ప్రజావాణి కార్యక్రమంను రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.ప్రజలు ఈ విషయాన్ని గమనించవలసినదిగా కోరినారు.

## మహబూబాబాద్ జిల్లాలో 52 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు

**మహబూబాబాద్ టౌన్ జూన్ 15, నవభూమి ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యక్షంగా ముచ్చటించే దిశగా కీలక ముందడుగు వేయబడింది. జిల్లాలో గల మొత్తం 82 రైతు వేదికలలో 52 వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు మూడు దశలలో ఏర్పాటు చేయబడ్డాయి. మొదటి దశలో రెండు, రెండవ దశలో 14, మూడవ దశలో 36 వేదికలకు ఈ యూనిట్లు అమర్చబడ్డాయి. మూడవ దశలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి జూన్ 16న సోమవారం సాయంత్రం 3 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో నేరుగా మాట్లాడనున్నారు. ఈ కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా రైతు వేదికల వద్ద ప్రత్యక్ష ప్రసారంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని అధికారులు కోరుతున్నారు. మహబూబాబాద్, జంగిలికొండ, మల్యాల, కేసముద్రం, పెనుగొండ, ఉప్పరపల్లి, బయ్యారం, కొత్తపేట, రామచంద్రపురం, గంగారం, కోమట్లగూడెం, మర్రిగూడెం, గార్ల, ముల్కనూరు, పోచారం, భూపతిపేట, బొద్దుగొండ, గూడూరు, కొత్తగూడ, పొగళ్లపల్లి, బత్తులపల్లి, నెల్లికుదురు, ఆలేరు, మునగలవీడు, ఇనుగుర్తి, చిన్న ముప్పారం, గిరిపురం, చిల్లంచర్ల, ధర్మారం, తొర్రూరు, మాటేడు, నాంచారిమాధుర్, డోర్నకల్, గొల్లచర్ల, చిలుకోడు, మన్నెగూడెం, కాంపల్లి, తాళ్ల సంకిస, కురవి, బలపాల, గుండ్రాతిమడుగు, దంతాలపల్లి, కుమ్మరికుంట్ల, పెద్ద ముప్పారం, ఉగ్గంపల్లి, జయ్యారం, పెద్దవంగర, ఔతాపురం, చిట్యాల, నరసింహులపేట, పెద్దనాగారం, కౌసల్యదేవిపల్లి రైతు వేదికలలో ఈ ప్రత్యక్ష ప్రసారం జరుగనుంది.ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ఏర్పాటు వల్ల ప్రభుత్వం, రైతుల మధ్య సమాచారం, సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందించే వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు.

## ప్రతిభ విద్యార్థుల ప్రభంజనం

**మహబూబ్‌నగర్-నవభూమి:** నీట్ ఫలితాల్లో మహబూబ్‌నగర్‌లోని ప్రతిభ విద్యార్థులు ప్రభంజనం చాటినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో విద్యార్థులను వారు అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు 700 మార్కులకు గానూ సి.మంజు 593, ఎండీ డానిష్ 544, మధుకుమార్ 527, హఫ్సాఫాతిమా 517, మారెమ్మ 501, భీమేశ్వరి 480, సుప్రజ 477, ముజాహిద్ 473, భావన 469, జశ్వంత్ 462, తన్మయి 461, ఐశ్వర్య 452, అరుణ్ 447, మెహరాజ్ 446, ప్రణవ్‌సాయి 441, నౌషిన్‌సుల్తానా 441, కే.గణేశ్ 437, అకేజఅంజుమ్ 435, శ్రీచందన 432, సిద్ధికానౌషిన్ 431, షాగుప్తా 426, షాగుప్తనాజ్ 426, రాహుల్ 426, స్ఫూర్తిరెడ్డి 422, యు.శృతి 420, జీ.ప్రణీత 418 మార్కులను సాధించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రతిభ కళాశాల గౌరవ సలహాదారులు కే.మంజులాదేవి, వీ.లక్ష్మారెడ్డి, కే.విష్ణువర్ధన్‌రెడ్డి, కే.జనార్దన్‌రెడ్డి, జీ.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు

◆ బిజెపి పాలనలో దిగజారిన దేశ ప్రతిష్ట సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాన్ వెస్లీ





**వీపనగండ్ల, జూన్ 16 నవభూమి** :సిపిఎం పార్టీ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు 14,15 గ్రామంలో నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ,,, విద్వేషాలు ఉద్రిక్తతలే మోడీ ఆయుధాలని, బిజెపి పాలనలో దిగజారిన దేశ ప్రతిష్ట, బీజేపీ పాలనపై ప్రజలలో తీవ్ర అసంతృప్తి పెరిగింది, పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారమని, వర్గ పోరాటం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సభ్యులు పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో దేశంలో అన్ని రకాల ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు అని ఈ సమస్యలు పరిష్కారానికి ప్రతి సభ్యుడు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రైతుల కల్తీ విత్తనాలను అరికట్టాలని,ఎరువులు రైతులకు సబ్సిడీతో అందించాలన్నారు. బోనస్ వెంటనే వేయాలని నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను ప్రజలు పోరాటాల ద్వారా పరిష్కారం అయ్యేటట్లు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల తరపున ప్రజా సమస్యల పట్ల నికరంగా నిలబడేది సిపిఎం పార్టీ,సిపిఎం కార్యకర్తలు అని అన్నారు. ప్రజా దోపిడికి వ్యతిరేకంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని గుర్తు చేశారు. ప్రజలను పెట్టుబడిదారులు దోపిడీ చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ పేరుతో విధ్వంసం సృష్టించే విధంగా ప్రయత్నం చేస్తుంది అని ఒకవైపు పాకిస్తాన్ తో యుద్ధం ఆపి, చర్చలు చేస్తామంటున్నారు. మన భారత దేశంలో మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం తో శాంతి చర్చలకు సిద్ధమని చెప్పిన వినకుండా నిర్బంధంగా ఎన్కౌంటర్లు చేస్తున్నారని అన్నారు.వెంటనే ఆపరేషన్ కగార్ ఆపాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఇజ్రాయిల్ మారను హోమ యుద్ధాన్ని తక్షణమే ఆపాలని 19న పాలస్తీనా సంఘీభావ దినాన్ని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వర్షాకాలం ప్రారంభం అయింది రైతులు వ్యవసాయానికి సిద్ధమయ్యారు ఇప్పటికి రైతు భరోసా అందక ప్రైవేటు వడ్డీల వైపు ఆలోచన చేస్తున్నారు కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు పోరాటాలతో పాటు పంచాయతీ ఎన్నికలలో ప్రజల పక్షాన పోరాటం చేసే ఎర్రజెండా పార్టీలను స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ఆ రకంగా కార్యకర్తలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఎండి జబ్బార్ పార్టీ నిర్మాణం పని పద్ధతులు గురించి శిక్షణ తరగతులు భోదించారు. ప్రజా పోరాటాలు చేసి , పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిక్షణ తరగతి కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటయ్య, మహబూబ్ పాషా, ఆది, నాయకులు వేణుగోపాల్, దేవేందర్, వెంకటేష్, రాజేందర్ గౌడ్, రాము, భగత్, ఎం వెంకటయ్య, భాస్కర్, కాజా, మహేష్, మల్లేష్, శేఖర్, కవిత, చిట్టెమ్మ, రాణి, కమలాకర్, రాజు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సంగినేనిపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సవిధాన్

# కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర





**వీపనగండ్ల జూన్ 16 నవభూమి** :వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామంలో జై బాపు జై భీమ్ జై సవిధన్ నినాదంతో పార్టీ నాయకులతో కలిసి పాదయాత్రలో గ్రామాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ,,, జై బాపు జై భీమ్ జై సవిధన్ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్న యాత్ర ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే సగినేనిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహం ఏర్పాటు ఏర్పాటు చేయడానికి ప్రతి ఒక్కరు కృషిచేసి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. మహనీయులను వాళ్ళ ఆశయాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను చైతన్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా జై బాపు జై భీమ్ జై సవిధన్ జరుగుతున్న యాత్ర దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు భాగ్యసములు కావాలని అన్నారు. భారత రాజ్యాంగం ఆనాడు రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతోనే చిన్న రాష్ట్రాలకు ఏర్పడేంత అవకాశం రాజ్యాంగంలో పొందుపరిచారు కాబట్టే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోగలిగామని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. అలాగే మహాత్మా గాంధీ బ్రిటిష్ పాలనలో ఆనాడు ఎందరినో నాయకులను సమకూర్చుకొని దేశం కోసం పోరాడిన వ్యక్తి బాబుజీ అని అన్నారు. మరి వాళ్ళ త్యాగాలను వృధా చేయకుండా ప్రతి వ్యక్తి చొరవ తీసుకోవాలని అన్నారు. అలాగే తమ పిల్లలను ప్రైవేటు స్కూల్లో కాకుండా ప్రభుత్వ బడిలో చదివించాలని ప్రభుత్వం పాఠశాలలో చదివితే పిల్లలకు పుస్తకాలు దుస్తులు అన్ని వసతులు ఉంటాయని, ప్రవేట్ పాఠశాలకు పంపిస్తే ఫీజుల భారం మధ్యతరగతి కుటుంబం భరించలేకపోతున్నారని అందువల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, నారాయణరెడ్డి, చిన్నారెడ్డి, ధనుంజయుడు, రామ్ రెడ్డి,లక్ష్మణ్, టైలర్ రాముడు, రాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన



**హత్నూర-నవభూమి** :నస్తిపూర్ గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ హత్నూర మండల్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగంతం కృష్ణ హత్నూర మండల్ నస్తిపురం గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది ఆ ఇండ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి మరియు డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్‌గాహాజరు కావడం జరిగింది డిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గామాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నస్తీపూర్ గ్రామానికి 10 ఇండ్లు సాంక్షన్ కావడం చాలా సంతోషమని అదే విధంగా కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల పార్టీ అని మాట ఇస్తే మాట తప్పని రేవంతన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం హత్నూర మండల్ మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా రెండు లక్షల రుణమాఫీ మరియు గృహలక్ష్మి పథకం 200 యూనిట్ల 500 గ్యాస్ సిలిండర్ల లబ్ధిదారులు మా నస్తీపూర్ గ్రామస్తులకు అదేవిధంగా సిసి రోడ్లు కూడా రావడం చాలా సంతోషమని ఆయన కాంగ్రెస్ పార్టీ రేవంతన్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా వచ్చిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అదేవిధంగా మండల నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రే కృష్ణ నస్తిపూర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ హకీం దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేశం దుర్గారెడ్డి మద్దూరు శ్రీనివాస్ రెడ్డి ఆత్మ కమిటీ డైరెక్టర్లు యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు కరిగేసాయి కాంగ్రెస్ నాయకులు అజీజ్ నస్తీపూర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు వరిగుంతం మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నస్తీపూర్ మాజీ సర్పంచ్ వరిగుంతం రాములు సీనియర్ నాయకులు వెంకటేశం గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు గొడుగు నరసింహులు గోవు శ్రీకాంత్ గోవు శ్రీధర్ సాయిబాబా నస్తీపూర్ గ్రామ యూత్ కాంగ్రెస్ కన్వీనర్ నీరుడి అనిల్ వరిగుంతం హరీష్ వరిగుంతం రాజు మాజీ వార్డు మెంబర్ వరిగుంతం లక్ష్మణ్ గోవు శంకర్ గోవు శ్రీనివాస్ గ్రామస్తులు మండల నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ పూడికతీతలో కమీషన్ల మేత

**వరంగల్-నవభూమి** : చారిత్రక భద్రకాళీ చెరువు పూడికతీత పనుల్లో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కమీషన్ల మేత మేస్తున్నారని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఆరోపించారు. శనివారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూడికతీత పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రకాళీ చెరువు పూడికతీత పేరుతో కాంగ్రెస్ నాయకులు కోట్ల రూపాయల అవినీతికి తెరలేపారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా చేపట్టిన పూడికతీత పనుల్లో పారదర్శకత లోపించిందని, టెండర్లలో గోల్ మాల్ జరిగిందన్నారు. గతేడాది నవంబర్‌లో నీటిని వదిలినా మార్చి వరకు టెండర్లు పిలవకపోవడంలో మతలబేంటని ప్రశ్నించారు. అర్హత లేని వారితో కుమ్మక్కయిన కుడా, ఇరిగేషన్ అధికారులు కమీషన్ల ప్రాతిపదికనే టెండర్లు కేటాయించారన్నారు.జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యే, ఎంపీ, మేయర్ల కమీషన్ల వాటా కోసమే పనుల్లో జాప్యం జరుగుతున్నదన్నారు. అసమర్థ కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించారని మండిపడ్డారు. నత్తనడకన సాగుతున్న పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూన్ 15 నాటికి పనులు పూర్తి చేస్తామన్న మంత్రుల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఇప్పటి వరకు పనులు ఎంత వరకు అయ్యాయో తెలియని పరిస్థితి నెలకొన్నదన్నారు. వర్షాలు పడితే జరిగిన పనులను ఎలా అంచనా వేస్తారన్నారు. భద్రకాళీ బండ్ నిర్మించినప్పుడు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని గగ్గోలు పెట్టిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు చెరువులో ఐల్యాండ్స్ ఎలా నిర్మిస్తున్నారని ప్రశ్నించారు. ఐల్యాండ్ల నిర్మాణాలతో చెరువును కుదించారని అన్నారు. మత్తడి నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని, పూడితతీత పనుల లెక్కలు తేలే వరకు కాం ట్రాక్టర్లకు బిల్లులు చెల్లించొద్దని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రకాళీ చెరువుపై ఆధారపడి 800 మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయని, వారంతా ఉపాధి కోల్పోయారని అన్నారు. రెండు వేల మంది మత్స్యకారులు నష్టపోతున్నారని వారికి జీవన భృతి చెల్లించాలన్నారు. నీళ్లు నిలిచిన గుంతలో పడి బాలు డు మృతి చెందడం బాధాకరమని, బాధిత కుటుంబానికి ఆర్థిక సహా యం అందజేయాలని దాస్యం డిమాండ్ చేశారు. ఆయన వెంట కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు మరుపల్ల రవి, బోయినపల్లి రంజిత్‌రావు, మేకల బాబురావు, దిడ్డి కుమారస్వామి ఉన్నారు.

## సంపత్‌కు రాజోళిలో పర్యటించే దమ్ములేదు



**గద్వాల-నవభూమి** : ప్రజలు ఛీకొట్టినా సిగ్గులేకుండా చిల్లర రాజకీయాలు చేస్తూ రైతుల పొట్టకొట్టడం మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌కు తగదని బీఆర్ఎస్ రాష్ట్ర నేత విజయ్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇ థనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టొద్దని ఆందోళన చేసిన రైతులను పోలీసులు జైలుకు పం పితే పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో నీకు ఓట్లు వేసి రాజకీయ బిక్ష పెట్టిన రాజోళి మండలంలోని ఏ గ్రామానికైనా వెళ్లే దమ్ముందా? అని ఆయన సవాల్ విసిరారు.త్వరలోనే సంపత్‌కుమార్ భూములు, ఇసు క, మైనింగ్ మాఫియా గురించి బయట పెడతామన్నారు. నడిగడ్డలో చేస్తున్న అరాచాకాలన్నీ పింక్ బుక్‌లో రాస్తున్నామని, పూర్తి స్థా యిలో విచారణ జరిపించి, నష్టపోయిన ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. సీడ్ పత్తి రైతు ల సమస్యలను రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్‌కు వివరించడానికి వెళ్తే అక్రమంగా అరెస్ట్ చేయిస్తారా అంటూ ప్రశ్నించారు. దీన్ని బట్టి చూస్తే సీడ్ కంపెనీలకు, ఆర్గనైజర్లకు గద్వాల జిల్లా కాంగ్రెస్ నాయకులు అమ్ముడుపోయారని అర్థమవుతున్నదని ఆరోపించారు. ము ఠాగా ఏర్పడి రైతులను నిలువునా ముంచుతున్నారని మండిపడ్డారు.రైతులకు జరుగుతున్న మోసాలను రైతు కమిషన్ దృష్టికి తీసుకెళ్లకుండా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షు డు నల్లారెడ్డి, నాయకులు పర్యటనను తప్పుదోవ పట్టించారన్నారు. సమస్యలున్న గట్టు, ధరూర్, కేటీదొడ్డి, మల్దకల్ మండలాల్లో ప ర్యటించకుండా సంబంధం లేని పుటాన్‌పల్లికి షెడ్యూల్ మార్చారన్నారు. సంబంధం లే కుండా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కు పుటాన్‌పల్లికి వచ్చాడని, అతడి వల్లే గొడవ జరిగిందన్నారు. గొడవ చేసిన కాంగ్రెసోళ్లను వదిలి రై తు సమస్యలు లేవనెత్తిన మమ్మల్ని, కమిషన్ ఎదుట వాదనలు వినిపించకుండా అక్రమ ంగా అరెస్ట్ చేశారన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేదంటే పోరాటం చేస్తామన్నారు.

## నీట్‌లో వాగ్దేవి విజయ దుందుభి

**మహబూబ్‌నగర్-నవభూమి:** నీట్ యూజీ-2025 పరీక్షా ఫలితాల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ ఢంకా మోగించారని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి తెలిపారు. నీట్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85మంది విద్యార్థుల్లో 38పైగా మెడికల్ సీట్లు సాధించారన్నారు.

వన్‌క్లాస్ ప్రత్యేక ప్రోగ్రాంతో ఇన్నోవేటివ్ సైంటిఫిక్ టీచింగ్ అప్రోచ్‌తో నాణ్యమైన విద్యను అందించి జాతీయస్థాయిలో మేముసైతం అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించినట్లు తెలిపారు. సాధారణ విద్యార్థులను సైతం డాక్టర్లుగా మార్చిన ఘనత వాగ్దేవి కళాశాలకు దక్కిందన్నారు. ఇంతటి ఘన విజయానికి అధ్యాపకుల సమిష్టి కృషి ప్రధాన కారణమన్నారు.

మట్టిలో మాణిక్యాలై ఆర్థికంగా వెనుకబడిన కొందరు నిరుపేద విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తూ వారి కళలను నిజం చేస్తూ డాక్టర్లుగా ఎదిగేందుకు బంగారు బాటలు వేస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావనిరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్‌రెడ్డి, అకాడమీ అడ్వైజర్ యాకుబ్, ఎంసెట్ ఇన్‌చార్జి షాకీర్, ఎగ్జామినేషన్ ఇన్‌చార్జి చెన్నయ్య, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, సతీష్‌రెడ్డి, నాగేందర్, రాఘవేంద్రరావు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంధమల్ల, వీరారెడ్డిపల్లిలో భూసేకరణకు కసరత్తు



**యాదాద్రి-నవభూమి :**సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ జిల్లా యంత్రాంగానికి సవాల్‌గా మారింది. భూముల ధరలు రెట్టింపు కావడంతో, తమ విలువైన భూములను తక్కువ ధరకే ప్రభుత్వానికి అప్పగించేందుకు రైతులు ఒప్పుకోవడంలేదు. దీంతో జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులైన గంధమల్ల, బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ నిర్మాణాలకు భూసేకరణ కష్టంగా మారింది. రైతులు ఎకరాకు రూ.40లక్షలు డిమాండ్ చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం రూ.11.50లక్షలు మాత్రమే ఇస్తామంటోంది.రైతులకు భూసేకరణ చట్టం-2013 ప్రకారం పరిహారం చెల్లించనున్నారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంతో భూములు కోల్పోతోన్న రైతులకు ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ ధరలకు మూడింతలు చెల్లించేందుకు అంచనాలు సిద్ధంచేస్తోంది. శుక్రవారం కలెక్టరేట్‌లో సాగునీటి ప్రాజెక్టుల కింద భూముల సేకరణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు చెల్లించాల్సిన పరిహారంపై రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు సీరియస్‌గా చర్చించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, వీలైనంత త్వరగా అవార్డ్‌ను పాస్ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అయితే పరిహారం తీసుకునేందుకు రైతులను ఎలా ఒప్పించాలన్న అంశంపై కూడా అధికారులు చర్చించారు. అయితే మార్కెట్ ధర ప్రకారం ఈ ప్రాంతంలోని రైతులు రూ.40లక్షలకు తక్కువగా తీసుకునే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ ధర రూ.3.60లక్షల వరకు ఉంటుంది. ముంపునకు గురయ్యే ప్రాంతాల్లోని రైతులు అడుగుతున్న పరిహారానికి... ప్రభుత్వం చెల్లిస్తామన్న పరిహారానికి భారీ వ్యత్యాసం కన్పిస్తుంది. ఈ నేపథ్యంలో భూసేకరణ వేగవంతమయ్యేనా? రైతులను ఏవిధంగా ఒప్పించాలన్న అంశంపై జిల్లాయంత్రాంగం తీవ్రంగా కసరత్తు ప్రారంభించింది.

# పకడ్బందీగా సమర్ధవంతమైన పాలన

### ◆ జిల్లా కలెక్టర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందీప్ కుమార్

**సిరిసిల్ల జూన్ 15 నవభూమి బ్యూరో :**పేద ప్రజల విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే... ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా, పకడ్బందీగా సమర్థవంతమైన పాలనను రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు అందిస్తున్నారు. సహజ వనరుల అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేస్తూ అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్నారు... అన్ని రంగాలపై దృష్టి సారిస్తూ పాలనలో తనదైన ముద్ర వేస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఏడాది పాలనపై స్పెషల్ స్టోరీ... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ... లక్ష్యం వైపు స్పష్టత ఇస్తూ... జిల్లాలో పాలనా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్య, వైద్య వ్యవస్థల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు..ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ...జిల్లా కలెక్టర్ వివిధ ప్రభుత్వ విద్య సంస్థలను ఆకస్మిక తనిఖీ చేస్తూ... పాఠాలు బోధిస్తూ... విద్యాలయాల్లో వసతులు పరిశీలిస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్సు, మ్యాథ్స్, ఇంగ్లీష్ తదితర పాఠాలు బోధిస్తూ.. వారిని వివిధ ప్రశ్నలు అడుగుతూ ప్రోత్సహిస్తున్నారు. లక్ష్యం వైపు స్పష్టతను ఇస్తూ భవిష్యత్ ప్రణాళికపై మార్గదర్శిగా నిలుస్తున్నారు.విద్యార్థుల విద్యా బోధన పై ప్రత్యేక శ్రద్ధ....పదో తరగతి విద్యార్థులపై శ్రద్ధ పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించారు. జిల్లాకు ఇటీవల రాష్ట్ర స్థాయిలో ఐదో ర్యాంకు వచ్చింది. అలాగే కస్తూర్బా గాంధీ రెసిడెన్షియల్ విద్యార్థులకు 6వ తరగతి నుంచి 12 వ తరగతుల వారికి అన్ అకాడమీ ద్వారా ఐఐటీ, జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్నారు. గత ఏడాది 3,269 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలలో అధునాతన సౌకర్యాలు కల్పిస్తూ...జిల్లాలోని 486 ప్రభుత్వ పాఠశాలల్లో ఐసీటీ ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ డిజిటల్ మాధ్యమంలో బోధనను అందిస్తున్నది. ఆయా విద్య సంస్థల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా ఔట్ సోర్సింగ్ కింద టీచర్ల నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేశారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు నిర్వహణ అవసరమైన వారికి దంత చికిత్స, కంటి అద్దాలు పంపిణీ చేయించారు.స్త్రీ, శిశు, వృద్ధుల సంక్షేమానికి పటిష్ట చర్యలు... పేద విద్యార్థులకు ఆర్థిక భరోసా...అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేస్తూ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. కుటుంబంలో నిరాదరణకు గురైన వృద్ధులకు మండేపల్లిలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయాన్ని కల్పిస్తున్నారు. అలాగే వీర్నపల్లి మండలం గోనె నాయక్ తండాకి చెందిన బదావత్ మధులత ఐఐటీ చదువు నిమిత్తం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ కింద 1 లక్షా 52 వేల రూపాయలు అందజేశారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లికి చెందిన దోమకొండ లహరి అనే బదిర విద్యార్థినికి ఉన్నత చదువుల నిమిత్తం లక్షా 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ప్రభుత్వ వైద్య సేవలపై ఫోన్ లో ఆరా...జిల్లాకేంద్రం సిరిసిల్లలోని జిల్లా కేంద్ర దవాఖాన, వేములవాడ ఏరియా దవాఖాన, అన్ని మండలాల్లోని పీహెచ్సీలు, సీహెచ్సీలు క్రమం తప్పకుండా ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. ఆసుపత్రి ఆవరణ, లోపల పారిశుధ్య చర్యలు, మందులు, వ్యాక్సిన్ల నిల్వలు, ఓపీ, ఇన్ పేషెంట్ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు తెలుసుకొని వారితో కలెక్టర్ సెల్ ఫోన్లో మాట్లాడి, వైద్యం అందిస్తున్న తీరు, మందుల పంపిణీపై ఆరా తీస్తున్నారు. ఆయా దవాఖానల్లో ఉన్నత విద్య ప్రమాణాలు కొనసాగేలా కాంట్రాక్టు కింద డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకానికి అభ్యర్థులను కలెక్టర్ స్వయంగా ఇంటర్వ్యూ చేసి అర్హులను ఎంపిక చేశారు. ప్రత్యేక చొరవతో...ప్రభుత్వ ఆసుపత్రులలో వసతుల కల్పన...సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి ఆవరణలో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు ఆయా ఎమర్జెన్సీ, ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేసి, నూతన బోర్ వెల్ వేయించడం జరిగింది. వసతులు మెరుగు పరిచేందుకు, వైద్య ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నారు. దాదాపు రూ. 22 లక్షలతో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీహెచ్ సీల్లో గదుల మరమత్తు, విద్యుత్, సీసీ కెమెరాలు, జెనరేటర్ తదితర సౌక ర్యాలు కల్పించే పనులు చేయిస్తున్నారు.పేదల వైద్యానికి భరోసా... వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ....వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన చిన్నారి నయనశ్రీ క్యాన్సర్ తో బాధపడుతున్న నేపథ్యంలో 10 లక్షల రూపాయలు, అలాగే సిరిసిల్లలోని గణేష్ నగర్ కు చెందిన కోడం హరికిషన్ కొడుకు బోన్ క్యాన్సర్ తో బాధపడుతూ వైద్యానికి ఆర్థిక సహాయం కోసం సంప్రదించగా లక్షా 42 వేల రూపాయలు, ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామానికి చెందిన బొల్లె శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వైద్యానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చెక్కు అందజేశారు.



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి దోహదం... చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ...సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులు, ఆర్డర్లపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ వారి సమస్యలు ఎప్పటి కప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి మరియు చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ వారికి ఆర్థిక అభివృద్ధి కి దోహదపడుతున్నారు. వేములవాడలో యారన్ డిపో మంజూరుకు ప్రత్యేక చొరవ చూపి విజయవంతంగా కొనసాగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.పేదలకు ఆర్థిక సహాయం, మనోధైర్యం కల్పిస్తూ... ఆపదలో ఉన్నవారికి మానవత్వంతో అండగా నిలుస్తూ..సిరిసిల్లకు చెందిన నిరుపేద మహిళ గాజుల అఖిల ఉపాధి, కుటుంబ పోషణ నిమిత్తం జూకి కుట్టు మిషన్, అగ్ని ప్రమాదం సంభవించి, ఇల్లు కాలిపోయిన పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనారోగ్య, ఆర్థిక కారణాలతో ఇబ్బందులు పడుతున్న వృద్ధ దంపతులకు ఆర్థిక చేయూత. అధికారిక పర్యటనలో ప్రమాదాలకు గురైన క్షతగాత్రులను, మతిస్థిమితం కోల్పోయిన అభాగ్యులను మానవత్వంతో వారికి అవసరమైన సహాయం అందిస్తూ ఆపదలో ఉన్న వారికి మనోధైర్యం ఇస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు.ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ విస్తరణ పనులు...వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణతోపాటు పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారిచే శంకుస్థాపన చేయించారు. వేములవాడలో రోడ్డు విస్తరణపై దృష్టి సారించి భూ నిర్వాసితులకు నష్ట పరిహారం అందచేశారు.ప్రణాళిక బద్ధంగా పనులు వేగంగా చేపట్టేలా ముందుకు వెళ్తున్నారు. ఇటీవల శివరాత్రి వేడుకలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా ముగిసేలా అధికారులతో ప్రణాళిక ప్రకారం పనులు చేయించారు.గోశాలలోని కోడెల సంరక్షణలో తన వంతు కృషి....తిప్పాపూర్ గోశాలలో అనారోగ్యానికి గురైన కొడెలకు పశుసంవర్ధక శాఖ వైద్య బృందంతో చికిత్స అందిస్తూ...వాటి సంరక్షణకు అన్ని చర్యలు దగ్గరుండి చేపడుతున్నారు. అర్హులైన రైతులకు మాత్రమే కోడెలు పంపిణీ చేయించేలా పకడ్బందీ ప్రణాళిక అమలు చేసి స్వయంగా పంపిణీ కార్యక్రమం లో పాల్గొని కోడెలను వ్యవసాయానికే వినియోగించాలని సూచిస్తున్నారు. విధుల్లో నిర్లక్ష్యం... అవినీతి అధికారులపై కఠిన చర్యలు..విధుల్లో నిర్లక్ష్యం వహించిన, అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటూ పరిపాలనాపరమైన సంస్కరణలు తీసుకువస్తూ ప్రభుత్వ సేవలను క్రమశిక్షణతో సకాలంలో ప్రజలకు అందిస్తున్నారు. వివిధ దినపత్రికల్లో రోజు ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై సంబంధిత అధికారుల నుంచి రిజైన్డర్స్ క్రమం తప్పకుండా తెప్పించి ఆ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నారు.లిప్రభుత్వ భూములకు రక్షణ...సహజ వనరుల సంరక్షణ..ప్రభుత్వ భూములను ఆక్రమించిన వందలాది ఎకరాలను ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని, ప్రభుత్వ భూములకు రక్షణగా నిలిచారు. ఇసుక, మట్టి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ లే ఔట్లకు అడ్డుకట్ట వేశారు. సిరిసిల్లలోని వివిధ వాణిజ్య సముదాయాలకు కాలం చెల్లిన ట్రేడ్ లైసెన్సులు జరిమానాలు విధించి తిరిగి జారీ చేయిస్తున్నారులిదివ్యాంగులకు దివ్యమైన ఉపాధితో వారి జీవితాల్లో వెలుగులు నింపారు..దివ్యాంగులకు పెట్రోల్ పంపు నిర్వహణ బాధ్యతలు అప్పగించి 24 మందికి ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారు. విజయవంతంగా కొనసాగేలా పకడ్బందీగా అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అర్హులైన దివ్యాంగులకు ఎప్పటి కప్పుడు ఉపకరణాలు తక్షణమే పంపిణీ చేయిస్తున్నారు.ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి... పరిష్కారానికి ఆదేశిస్తూ.....ప్రతీ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజావాణి నిర్వహణతో పాటు, ప్రతి దినము కార్యాలయ పని దినాల్లో వివిధ సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తు మరికొన్ని తక్షణమే స్వయంగా పరిష్కరిస్తున్నారు.ప్రజా ప్రభుత్వం కార్యక్రమాలను విజయవంతముగా నిర్వహిస్తూ...ప్రజాపాలన - ప్రజావిజయోత్సవాల ఘనంగా చేపట్టారు. భూ భారతి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం పై అన్ని మండల కేంద్రాల్లో విజయవంతంగా అవగాహన సదస్సుల నిర్వహింపజేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మరియు మెడికల్ కాలేజీ లలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా క్యాంటీన్లు ప్రారంభం.. విజయవంతంగా నిర్వహణ..సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిరిసిల్లలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అర్హులైన పేదవారికి పారదర్శకంగా అందజేత..రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను రికార్డు స్థాయిలో పారదర్శకంగా అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పంపిణీ చేసి, నిర్మాణాలు త్వరగా చేపట్టేందుకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. పైరవీలు, అవినీతికి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పేదవారు తమ సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కలెక్టర్ కు లబ్దిదారులు ఇటీవల కలెక్టరేట్ కు వచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు.ముందస్తు ప్రణాళికతో... ఇబ్బందులు దూరం....జిల్లాలో వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేయించారు. ఎక్కడా ఇబ్బందులు రాకుండా అధికార యంత్రాంగంతో పనులు చేపట్టారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులతో నిత్యం పనులు చేయిస్తూ.. ఆకస్మిక తనిఖీలో పరిశీలిస్తున్నారు.మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో....ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో జిల్లాలోని ఎనిమిది స్వశక్తి సంఘాలకు ఎరువులు, పురుగు మందులు, విత్తనాల విక్రయ కేంద్రాల మంజూరు పత్రాల పంపిణీ చేశారు. జిల్లాలోని మహిళా సంఘాలకు 190 ధాన్యం కొనుగోలు కేంద్రాల కేటాయింపు, విజయవంతంగా కొనుగోళ్లు పూర్తి చేసేలా ప్రణాళిక అమలు చేశారు. దాదాపు రూ. 7 కోట్ల కమీషన్ వారికి దక్కనుంది. పలువురు క్యాంటీన్లు, ఇతర ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేయించారు. తమకు మేలు చేకూరేలా చర్యలు తీసుకుంటున్న కలెక్టర్ కు మహిళా సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ నిర్వహించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు, రైతులకు విత్తనాలు, టీ ప్రైడ్ లబ్దిదారులకు మంజూరు పత్రాలు, మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. ఎస్.హెచ్.జి. సభ్యులకు పెట్రోల్ బంకులు, రైస్ మిల్లుల నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు.లిమంత్రుల నుంచి ప్రశంసలు అందుకుంటూ...లి రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన, ఆదేశాల మేరకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందేలా ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గార్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ వారి ప్రశంసలు అందుకుంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలకు సుపరిపాలన అందిసున్నారు.

## రోటరీ క్లబ్ అహ్మదాబాద్ విమాన ప్రమాద బాధితులకు సంతాపం: సంఘీభావంతో కొవ్వొత్తుల ర్యాలీ




**మహబూబాబాద్ టౌన్ జూన్ 15, నవభూమి ప్రతినిధి:** రోటరీ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించినవారి ఆత్మలకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు సానుభూతి, సంతాపం వ్యక్తం చేస్తూ శనివారం సాయంత్రం జిల్లా కోర్టు నుండి నెహ్రూ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించబడింది. క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు, వ్యవస్థాపక అధ్యక్షులు మద్దుల సురేందర్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ తోరణాలు నగేష్ కుమార్, బొల్లం శ్రీనివాస్, గిరిధర్ గుప్తా, కళ్లెం వెంకట రెడ్డి, సంతన్ రామరాజు పాల్గొన్నారు.ర్యాలీ అనంతరం క్లబ్ అధ్యక్షులు గూడూరు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఈ ప్రమాదం దురదృష్టకరమని, సాంకేతికత అభివృద్ధి చెందినప్పటికీ సంబంధిత వ్యక్తుల నిర్లక్ష్యం వల్ల ఈ సంఘటన జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందించాలని కోరారు.

## శీను బాబు ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ నాయకుని జన్మదిన వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) జూన్ 15 నవభూమి న్యూస్:**ఐఎన్టియుసి ఆర్జి- 3 బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఐఎన్టియుసి కార్యాలయం శ్రీపాద భవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉన్నత పదవులు ఆశించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని శీను బాబు కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### విమానం ఎగిరేనా?

## ముందుకు సాగని భూసేకరణ ప్రక్రియ



**వరంగల్-నవభూమి :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక మలుపుగా భావించే మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ ప్రక్రియ ఎంతకీ ముందుకు సాగడం లేదు. ఎయిర్‌పోర్టు అభివృద్ధికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎడతెగని జాప్యం చేస్తున్నది. వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా మంత్రి కొండా సురేఖ ఎన్నిసార్లు సమీక్షలు నిర్వహించినా ఎయిర్‌పోర్టు అభివృద్ధిలో ఎలాంటి మార్పు ఉండడం లేదు. మౌఖిక ఆదేశాలతో సమీక్షలు ముగిసిపోతున్నాయి. వరంగల్ జిల్లాలోని అధికార యంత్రాంగం తీరు ఇలాగే ఉంటున్నది. సమీక్ష తర్వాత రెండు మూడు రోజులు హడావుడి చేసి ఆ తర్వాత పక్కన పెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం తీరుతో మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణపై అయోమయం నెలకొన్నది. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అవసరమైన భూ సేకరణ కోసం వరంగల్ జిల్లా యంత్రాంగం సర్వే చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం నిర్ణయించడంలో జాప్యం జరుగుతున్నది.మూడు సార్లు రైతులతో సమావేశాలు నిర్వహించినా పరిహారం ధరపై స్పష్టమైన నిర్ణయానికి రావడం లేదు. ఇటీవల జరిగిన సమావేశంలో వ్యవసాయ భూమికి ఎకరాకు రూ.1.20కోట్లు, లే అవుట్ ప్లాట్‌కు చదరపు గజానికి రూ. 4,887 చొప్పున అధికారులు ప్రతిపాదించారు. భూములు కోల్పోతున్న రైతులు ఈ ధరను అంగీకరించలేదు. మరోసారి సమావేశమవుదామని చెప్పి అధికారులు వాయిదా వేశారు. భూసేకరణపై నాలుగు నెలలుగా ఇదే వైఖరి కొనసాగుతున్నది. మామునూరు ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే 696 ఎకరాల భూమి ఉండగా, మరో 253 ఎకరాలు అవసరం ఉన్నది. దీంట్లో 220 ఎకరాల వ్యవసాయ భూమి, 33 ఎకరాల ప్లాట్లు ఉన్నాయి.నక్కలపల్లిలో 47 ఎకరాలు, గాడిపల్లిలో 197 ఎకరాలకు సంబంధించి సర్వే చేసిన అధికారులు నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి మూడు నెలలవుతున్నది. రైతులకు న్యాయం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగం తీవ్ర జాప్యం చేస్తుండడంతో భూ సేకరణకు అడ్డంకులు పెరుగుతున్నాయి. ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటి నుంచి ముందుగానే భూములు కొనుగోలు చేసిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇక్కడి భూముల ధరలు పెంచుతున్నారు. అధికారులు తమ ప్రతిపాదనలు ప్రకటించే సమయానికి భూ యజమానులు అంతకుముందు సమావేశంలో కంటే ధరలను పెంచి చెబుతుండడంతో భూ సేకరణలో స్తబ్ధత ఏర్పడుతున్నది.బీఆర్ఎస్ హయాంలో అడుగుహైదరాబాద్ రాష్ట్రాన్ని పాలించిన నిజాం సర్కారు హయాంలో వరంగల్ సుబేదార్ (ప్రాంతీయ కేంద్రం)గా ఉండేది. వరంగల్‌లో అప్పుడు అజంజాహి టెక్స్‌టైల్ మిల్లును ఏర్పాటు చేశారు. మీర్ ఉస్మాన్ అలీఖాన్ హయాంలో మామునూరు ఎయిర్ పోర్టును నిర్మించడంతో హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి వాయుదూత్ పేరుతో 1930 నుంచి విమానాలు నడిచేవి. కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో 1981లో సర్వీసులు నిలిచిపోయాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మామునూరు ఎయిర్‌పోర్టు సేవల పునరుద్ధరణకు అడుగులు పడ్డాయి. ఇందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ ప్రణాళికను 2020లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించింది.ఈ ప్రతిపాదనలతో 2022లో కేంద్ర ప్రభుత్వం మామునూరు ఎయిర్ పోర్టును ఉడాన్ పథకంలో చేర్చింది. మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి కోసం 2023లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త బృందం ఏర్పాటు కాగా, రూ. 592 కోట్లతో పునరుద్ధరించాలని పేర్కొన్నది. ఇందుకు అవసరమైన నిర్ణయాలు, నిధులు, భూసేకరణపై కార్యాచరణను ప్రతిపాదించింది. విమాన సర్వీసుల పునరుద్ధరణ కోసం మామునూరు ఎయిర్‌పోర్టులో 2.9 కిలోమీటర్ల పొడవుతో రన్‌వే, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్, నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మించాలని సూచించింది. ఇందుకోసం అప్పటికే ఉన్న 696 ఎకరాల భూమికి అదనంగా మరో 253 ఎకరాలు సేకరించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ 17న రూ. 205 కోట్లు విడుదల చేసింది.నాలుగు నెలలుగా..వరంగల్ నగర సమీపంలోని మామూనూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి, విమాన సర్వీసుల పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా ఆ దిశగా కార్యాచరణ అమలు కావడంలేదు. శంషాబాద్ ఎయిర్‌పోర్టును నిర్మించే ముందు కేంద్ర ప్రభుత్వంతో, హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్ సంస్థ ఒప్పందం చేసుకున్నది. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో అప్పటికే ఉన్న విమానాశ్రయాలు, కొత్త వాటి అభివృద్ధికి అనుమతించొద్దని ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్ సమీపంలోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి 150 కిలో మీటర్ల పరిధిలో మరో ఎయిర్‌పోర్టు సర్వీసులు ఉండకూడదనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరిలో రద్దు చేసింది. మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్ధరణ పనుల్లో అప్పటి నుంచి ఎలాంటి పురోగతి కనిపించడం లేదు.

## శ్రీసరస్వతి శిశు మందిర్‌కు రూ.లక్షల 2కంప్యూటర్లు, నోటు బుక్స్, పెన్నులు ఇచ్చిన ఎన్నారై చెరుపల్లి శ్రీనివాస్



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 15:-** స్థానిక శ్రీసరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు లక్ష రూపాయలు విలువగల నోటు పుస్తకాలు, పెన్నులు, పాఠశాలకు 2 కంప్యూటర్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పాఠశాలగా గుర్తింపు పొందిన సరస్వతి విద్యాలయాలు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఆంగ్ల విద్య అభ్యసించడం తప్పనిసరి అయినప్పటికీ దేశభక్తిని, ధర్మాన్ని, సంఘసేవను మర్చిపోవద్దని గుర్తు చేశారు. ఎదగాలనే విద్యార్థులు చదువుకొని విజేతలు కావాలని కోరారు. పాఠశాల సమితి ప్రధాన కార్యదర్శి యామిని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా గట్టుప్పల్ ప్రాంతానికి చెందిన ఎన్నారై చెరుపల్లి శ్రీనివాస్ మిర్యాలగూడ లోని శిశుమందిర్ కు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. దాతలు ఇచ్చిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చక్కగా చదువుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల సమితి సభ్యులు గూడూరు శ్రీనివాసరావు, ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్, గట్టుపల్ ప్రధానోపాధ్యాయుడు నరేష్ తో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

## బిఎల్ఆర్ బ్రదర్స్ ఈశ్వర బంధం ద్వారా 800 మందికి బోజనాలు పంపిణీ



**మిర్యాలగూడ నవభూమి జూన్ 15:-** ఆదివారం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం సల్కనూరు గ్రామానికి చెందిన తుపాకుల లింగయ్య దామరచర్ల మండలం కేశవపురం గ్రామానికి చెందిన తప్పెట్ల రమేష్ దామరచర్ల మండల కేంద్రానికి చెందిన షేక్ సుభానిమాడుగులపల్లి మండలం పాములపాడు గ్రామానికి చెందిన చింతకాయల పర్వతాలుమిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన కుంచం లక్ష్మమ్మ యాద్గర్ పల్లి గ్రామానికి చెందిన ఈద్గదిండ్ల సైదులు స్వర్గస్థులవడంతో శాసనసభ్యులు బత్తులలక్ష్మారెడ్డి బిఎల్ఆర్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఈశ్వర బంధం కార్యక్రమంలో భాగంగా ఆయా కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు 800 మందికి బోజనాలు అందజేశారు.

నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ సోమవారం 16,జూన్,2025

# సీటీస్కాన్ ఉన్నా ఉపయోగమేదీ?



**భువనగిరి-నవభూమి:** భువనగిరి జిల్లా ఆస్పత్రికి మంజూరైన సీటీ స్కాన్ నిరుపయోగంగా మారింది. దీంతో సీటీ స్కాన్ తప్పనిసరి అయిన బాధితులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ ల్యాబ్‌లను ఆశ్రయిస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్ చొంగ్తు జిల్లా ఆసుపత్రి పరిశీలనకు వచ్చిన సమయంలో జిల్లా ఆసుపత్రి ఆవరణలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కు ఆమె అప్పటికప్పుడే సీటీ స్కాన్ యూనిట్‌ను మంజూరు చేశారు. సుమారు నాలుగు నెలల క్రితం సీటీ స్కాన్ యూనిట్ టీహబ్‌కు చేరింది. కానీ పలు కారణాలతో నేటికీ రూ.కోట్ల విలువైన ఆ యంత్రాన్ని గదికే పరిమితం చేశారు. హైటెన్షన్ పవర్, టెక్నీషియన్ల కొరతప్రస్తుతం ఉన్న విద్యుత్ సామర్థ్యంతో సీటీ స్కాన్ యూనిట్ నిర్వహణ సాధ్యం కాదు. హైటెన్షన్ పవర్ కనెక్షన్ ఉంటేనే స్కాన్ యూనిట్ పనిచేస్తుంది. ఈ మేరకు హైటెన్షన్ పవర్ కనెక్షన్ కోసం వైద్యాధికారులు చేసిన దరఖాస్తుతో ట్రాన్స్‌కో సుమారు రూ.11లక్షల అంచనాతో ప్రతిపాదనలు ఇచ్చినట్లు తెలిసింది. కానీ నెలలు గడుస్తున్నా చలానా చెల్లించకపోవడంతో నేటికీ కనెక్షన్ ఇవ్వలేదు. అలాగే సిటీ స్కాన్ నిర్వహణకు రేడియాలజిస్ట్ అందుబాటులో ఉన్నప్పటికీ అవసరమైన నలుగురు టెక్నీషియన్ల నియామకం కోసం ఆసుపత్రి అధికారులు వైద్య ఆరోగ్య శాఖకు పంపిన ప్రతిపాదనలకు నేటికీ మోక్షం లభించలేదు.

## కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

### జీతాల పెంపు పట్ల సిఐటియు నేతల హర్షం



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 15:**-కార్మికుల సంక్షేమాని కోసం సిఐటియు రాజీలేని పోరాటాల నిర్వహిస్తుందని, కార్మికులు ఐక్యంగా ఉండి పోరాడాలని రెడ్డి ల్యాబ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్ష కార్యదర్శులు అడ్డాడా శ్రీనివాస్, శీలం వేణుగోపాలరావు కోరారు. ఆదివారం సాయంత్రం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ యూనిట్ ఫైవ్ పెద్దదేవులపల్లిలో పర్మినెంట్ కార్మికులకు ఉన్న వేతనం పైన 13030 రూపాయలు పెంచుతూ అగ్రిమెంట్ చేయడం జరిగిందని చెప్పారు. జీతాలు పెంపు పట్ల హర్షం వ్యక్తం చేశారు. యూనిట్ ఫైవ్ యాజమాన్యం కృష్ణారావు వంశీకృష్ణ అంజయ్య రవికుమార్ చర్చలో పాల్గొన్నారని చర్చలు ఉత్సవ పూర్వకాలంలో విజయవంతమైనవన్నారు. యాజమాన్యాలు కార్మికులు హక్కులను విధులను గుర్తిస్తే ఎంతటి విజయాలైన సాధించవచ్చున్నారు. జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరై సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సత్యనారాయణ ప్రసాద్ సింగం సైదులు, కే శ్రీనివాస్, కే లింగయ్య, రామాంజనేయులు, బి రాములు, సిహెచ్ వెంకటేశ్వర్లు,డి జనార్దన్, ఏ నాగేందర్ పాల్గొన్నారు.

## 7 కిలోల నకిలీ విత్తనాలు పట్టివేత

**వాంకిడి-నవభూమి:**వాంకిడి పోలీస్ స్టేషన్ పరిదిలో ఆదివారం నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు మహారాష్ట్ర నుంచి ఆర్టీసీ బస్సులో 7 కిలోల నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు.నిందితుడు మహారాష్ట్రకు చెందిన విజయ్ గుర్తించారు. మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో పంచనామా నిర్వహించారు . నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ వివరించారు. ఈ తనఖీలో వాంకిడి ఏఎస్ఐ పోశెట్టి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సిబిల్ గుబులు

**నల్లగొండ-నవభూమి :** బ్యాంకులు కచ్చితంగా అమలుచేస్తున్న సిబిల్ స్కోర్ నిబంధన రైతులకు ఇబ్బందికరంగా మారిం ది. ఆర్‌బీఐ నిబంధన పేరుతో పం టరుణాలకు సైతం సిబిల్ స్కోర్‌ను బ్యాంకులు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. సిబిల్ స్కోర్ కనీసం 700 నుంచి 650 పాయింట్లు ఉంటేనే రైతులకు సైతం రుణాలు, ఇతర రుణాలు ఇస్తున్నారు. సిబిల్ నిబంధనతో రైతులు రుణాల కోసం ఇబ్బందిపడుతున్నారు.సిబిల్ స్కోర్ నిబంధనతో ప్రధానంగా చిన్న,సన్నకారు రైతులు రుణాలు పొందలేని పరిస్థితి ఏర్పడింది. రుణాల రికవరీలో మూడేళ్ల ట్రాక్ రికార్డ్ చూస్తున్నామని, ఆ రికార్డు సరిగా ఉంటే రైతులకు సిబిల్ స్కోర్ తక్కువ ఉన్నా రుణాలు ఇస్తున్నామని బ్యాంకర్లు చెబుతున్నా రు.గత రుణాల చెల్లింపుల్లో ఒకటి, రెండు నెలల వ్యత్యాసం ఉన్నా రుణాలు మంజూరు చేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే చిన్న, సన్నకారు రైతులు చాలామందికి ట్రాక్ రికార్డు ఉండడం లేదు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రంలో రుణమాఫీ పథకం దశలవారీగా అమలు చేయడంతో పంటరుణాలు పొందిన రైతులందరికీ రుణాల మాఫీకి ఐదేళ్ల సమయం పట్టింది. అదేవిధంగా వడ్డీల భారమూ ఎక్కువైంది. దీంతో పలువురు చిన్న, సన్నకారు రైతులు వడ్డీలు చెల్లించలేక, రుణాలు రెన్యువల్ కూడా చేయించుకోలేకపోయారు. దీంతో ఫెనాల్టీలు కలుపుతూ వచ్చిన బ్యాంకర్లు ఆ రైతుల ఖాతాలను డీఫాల్ట ర్ కింద, నిరర్థక ఆస్తుల కింద ప్రకటించారు. దీంతో ఇటీవల జరిగిన రుణమాఫీ పథకంలో సైతం ఈ రైతుల పేర్లను జాబితాల్లో చేర్చకపోవడంతో వారంతా రుణమాఫీ పథకానికి దూరమయ్యారు. అదేవిధంగా ఈ ఏడాది అమలైన రుణమాఫీ పథకం సైతం విడతల వారీగా కొనసాగడంతో రైతులంతా సకాలంలో వడ్డీగానీ, అసలుగానీ చెల్లించలేదు. దీంతో రుణఖాతాల రెన్యూవల్ నిలిచిపోయింది. గత ఏడాది వరకు ఏటా రుణాలు చెల్లించిన రైతులు సైతం రుణమాఫీ జమయ్యాక బ్యాలెన్స్ ఉంటే చెల్లిద్దామనే ఆలోచనతో వేచి ఉండడంతో వారందరి సిబిల్ స్కోర్ పడిపోయింది. దీంతో పెద్దసంఖ్యలో చిన్న, సన్నకారు రైతులు పంటరుణాలు పొందడానికి అనర్హులుగా తేలారు. బంగారం తాకట్టు పెట్టి తీసుకునే పంట రుణాలకు సైతం సిబిల్ స్కోర్ పరిగణనలోకి తీసుకుంటుండడంతో రైతు ల్లో కలవరం మొదలైంది. పంటరుణాలకు బ్యాం కర్లు సిబిల్ స్కోర్ పరిశీలించడం సరికాదని, ఈ నిబంధనను సడలించాల్సిందేనని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతు భరోసా భూభారతి ఆధారంగా..

**నల్లగొండ-నవభూమి::** ప్రభుత్వం భూభారతి పోర్టల్‌లో నమోదైన భూ విస్తీర్ణం, రైతుల వివరాల ఆధారంగానే రైతుభరోసా అందజేసేందుకు నిర్ణయించింది. వ్యవసాయయోగ్యం కాని భూములకు రైతుభరోసా పథకం వర్తించని విషయం తెలిసిందే. తాజాగా, ప్రభుత్వం రైతుభరోసాకు సంబంధించి మార్గదర్శకాలను, విధివిధానాలను వెల్లడించింది. వానాకాలం సీజనలో రైతుభరోసాను ఎకరానికి రూ.6వేల చొప్పున ఏడాదికి రూ.12వేలు చెల్లించనుంది. అయితే ఎన్ని ఎకరాల వరకు రైతుభరోసా చెల్లిస్తామనే దానిపై ప్రభుత్వం వివరాలు వెల్లడించలేదు.వానాకాలం సీజనలో రైతులకు పెట్టుబడి సాయం ఎలా అందించాలి? గతంలో ఉన్న పొరపాట్లను ఎలా సరిదిద్దాలి? అనే అంశంపై రైతుల వివరాలు, ఖాతా నెంబర్లు తిరిగి పంపించాలని సూచిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. పట్టాదారుల డేటాను సవివరంగా పంపేలా చూడాలని స్పష్టం చేసింది. ఆర్‌బీఐ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్సఫర్ ప్లాట్‌ఫాం కుబేర్‌ను ఉపయోగించి రైతుభరోసా సాయాన్ని అందించనుంది. పట్టాదారుల వివరాలు, బ్యాంక్ వివరాల్లో లోపాలు ఉంటే అవసరమైన వాటిని సరిదిద్ది అధికారులు పూర్తిగా ధ్రువీకరించిన తరువాతనే ప్రభుత్వానికి పంపించాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 11,56,800మంది పట్టాదారులు ఉన్నారు.ఈ నెల 5 వరకు కొత్త పాస్ పుస్తకాలు వచ్చినా..కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులకు సైతం రైతుభరోసాను వర్తించనుంది. అందుకు ప్రభుత్వం ఈనెల 5వ తేదీ వరకు కటాఫ్ డేట్‌ను ప్రకటించింది. 5వ తేదీ వరకు పాస్‌బుక్ పొందిన రైతులకు రైతుభరోసా అందుతుంది. యాసంగిలో నాలుగు ఎకరాలలోపు ఉన్న వారికి మాత్రమే రైతుభరోసాను చెల్లించిన ప్రభుత్వం వానాకాలంలో ఏ మేరకు చెల్లిస్తామనే దానిపై ఒక నిర్ణయానికి రాలేదు.

# కొత్త పింఛన్లకూ మోక్షం లేదు..

**నిర్మల్-నవభూమి :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు దాటుతున్నా.. పేదలకిచ్చిన హామీలు నెరవేరడం లేదు. కేవలం ఆరు గ్యారెంటీల్లోని ఒకటి, రెండు పథకాల గురించి ప్రస్తావించడం మినహా మిగతా వాటి ఊసే లేదు. ముఖ్యం గా ఆసరా లబ్ధిదారులకు పింఛన్ పెంచుతామని ఇచ్చిన హామీ ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. ఎన్నికలకు ముం దు తాము అధికారంలోకి రాగానే వృద్ధులు, వితంతువు లు, ఒంటరి మహిళలకు ఇచ్చే రూ.2016 పింఛన్‌ను రూ. 4వేలు, దివ్యాంగులకు ఇచ్చే పింఛన్‌ను రూ.4016 నుంచి రూ.6వేలకు పెంచుతామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటేసి గెలిపించిన పింఛన్‌దారులు పింఛన్ల పెంపు ఎప్పుడో అని ఆశగా ఎదురు చూస్తున్నారు. ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అంటూ ప్రచారం చేస్తున్నా.. ప్రతి పథకంలోనూ ఏదో ఒక కొర్రీ పెట్టి అర్హులను లబ్ధిదారుల జాబితాల నుంచి తొలగిస్తుండడంతో పేదలకు సక్రమంగా పథకాల ఫలాలు అందడం లేదు.అలాగే కొత్త పింఛన్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చి ఇంకా పాత పింఛన్లే ఇస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా దాదాపు 20 వేలకు పైగా లబ్ధిదారులు తమకు కొత్త పింఛన్లు ఎప్పుడిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ప్రతినెలా అందించే పింఛన్ డబ్బుల పంపిణీలోనూ తీవ్ర జాప్యం జరుగుతున్నదని లబ్ధిదారులు వాపోతున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతినెల మొదటి వారంలో ఠంఛన్‌గా పింఛన్ డబ్బులు అందగా, ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు మరో 20 రోజులు ఆలస్యంగా డబ్బులను పంపిణీ చేస్తున్నది. ఒక్కోసారి నెల దాటినా అందడం లేదు.పతినెల ఆలస్యమే..ఆసరా పింఛన్లతోనే బతుకుతున్న వృద్ధులు, దివ్యాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నుంచే పింఛన్ల పంపిణీలో జాప్యం చేస్తున్నది. చాలా మంది లబ్ధిదారులకు గత ఏప్రిల్ నెల పింఛన్ డబ్బులు నేటికీ అందలేదంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. నిర్మల్ జిల్లాలో అన్ని రకాల పింఛన్లు పొందుతున్న వారు 1,51,362 మంది ఉండగా.. వీరికి ప్రతి నెల రూ.31.58 కోట్లను పంపిణీ చేస్తున్నారు. ఇందులో వృద్ధాప్య పింఛన్లు 37,666, వితంతు 37,781, దివ్యాంగ 10,650 మందికి అందుతున్నాయి. అలాగే గీత కార్మికులు 293, చేనేత 53, ఫైలేరియా వ్యాధిగ్రస్తులు 232, డయాలసిస్ రోగులు 58, ఒంటరి మహిళలు 2148, బీడీ కార్మికులు 62,481 మందికి పింఛన్లు అందుతున్నాయి.చెట్టుపై నుంచి జారిపడ్డ..మూడేళ్ల కింద చెట్టుపై నుంచి



జారి పడడంతో కుడి కాలి పాదం దెబ్బతి న్నది. దీంతో నడవడం ఇబ్బందిగా మారింది. 2022లో నిర్మల్ ప్రభుత్వ దవాఖానలో నిర్వహించిన సదరం క్యాంపులో డాక్టర్లు పరీక్షించి వైకల్యం ఉన్నట్లు సర్టిఫికెట్ ఇచ్చారు. ఆ తర్వాత దివ్యాంగ పింఛన్ కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ, నేటికీ పింఛన్ మంజూరు కాలేదు. ఆఫీసర్ల దగ్గరికి ఎన్ని సార్లు పోయి అడిగాన.. ఇంకా గవర్నమెంటు నుంచి కొత్త పింఛన్లు రాలేదని అంటున్నరు. ఈ కాంగ్రె స్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఒక్క కొత్త పింఛన్ కూడా ఇవ్వలేదంటున్నరు. నా కాలు మంచిగున్నప్పుడు 8 బర్లతో గ్రామంలోనే డైరీఫాం నిర్వహిస్తూ పాలను సేకరించి నిర్మల్‌కు తీసుకెళ్లి అమ్మేవాన్ని. ఇప్పుడు నడవడానికి ఇబ్బంది ఉండడంతో ఉన్న బర్లను అమ్మేసిన. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలి. %-% రమేశ్‌రెడ్డి, దివ్యాంగుడు, తాంశ.పింఛనే ఆధారం..కాంగ్రెస్ ప్రభుత్వం అచ్చినంక రూ.4 వేల పింఛన్ ఇస్తమని అన్నరు. అచ్చి దగ్గర దగ్గర రెండేండ్లకు అస్తున్నది. రూపాయి కూడా పెంచలే. ఇప్పటికీ కేసీఆర్ ఇచ్చిన రూ.2 వేల పింఛనే అస్తున్నది. పింఛన్ పెంచుతామని చెప్పి పెంచకుండా కాంగ్రెసోళ్లు మాట తప్పుతున్నరు. నా ఇద్దరు కొడుకులు అనారోగ్యంతో చనిపోయిన్రు. నాకు ఏ ఆధారం లేదు. పింఛనే ఆధారం. కేసీఆర్ ఉన్నప్పుడు పింఛన్ ఏ నెలకు ఆ నెల టైంకు అస్తుండే. ఇప్పుడు అచ్చేదాక గ్యారెంటీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అచ్చినకాడి సంది పింఛన్ పెంచడం గురించి ఒక్క మాట కూడా లేదు. మా ముసలోళ్లంటే ఇంత అలుసుతనమా. అన్ని అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి ఎలచ్చన్ల గెలిసిండ్రు. ఇప్పటికైనా పింఛను పెంచి రూ.4 వేలు ఎప్పుడిస్తరో చెప్పాలి. లేకుంటే సర్పంచ్ ఎలచ్చన్ల కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతం.

# నీరా కేంద్రంపై నీలినీడలు

**భువనగిరి-నవభూమి:**గీత కార్మికుల సంక్షేమం, వారి బతుకుల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 7కోట్లతో నీరా కేంద్రాన్ని నందనం గ్రామం నిర్మించింది. అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నీరా కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపారు. కల్లును ప్రాసెసింగ్ చేయడానికి కావాల్సిన యంత్ర సామగ్రిని ఏర్పాటు చేసింది.బీఆర్ఎస్ హయాంలోనే పనులన్నీ పూర్తయ్యాయి. ఎన్నికల కోడ్ కారణంగా ప్రారంభానికి అడ్డుకట్టపడింది. దీంతో గీత కార్మికుల ఆశయం నెరవేరలేదు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నీరా కేంద్రాన్ని పట్టించుకోవడంలేదు. ప్రారంభించడానికి కాలయాపన చేస్తున్నది. గీత కార్మికుల జీవన ప్రమాణాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నది. తక్షణమే నీరా కేంద్రాన్ని ప్రారంభించాలని గీత కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలో నందనం గ్రామంలో నీరా తాటి, ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని నిర్మించింది. అందుకు అవసరమైన యంత్ర సామగ్రినీ తెప్పించారు. ఈ నీరా కేంద్రం ఏర్పాటుతో యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని పలు మండలాలకు చెందిన వేలాది మంది గీత కార్మికులు, వారి కుటుంబాలకు, యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని భావించారు. నీరా కేంద్రంలో తాటి, ఈత కల్లును ప్రాసెసింగ్ చేసి దేశ విదేశాలకు ఎగుమతులు చేపడుతారు. అంతేకాకుండా తాటి బెల్లం, చక్కరలతో పాటు చాక్లెట్‌లు, తాటి ఆకులతో గృహోపకరణాలు, ఆట వస్తువులను తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తారు.ఆరోగ్య ప్రదాయిని నీరా పస్తుతం మార్కెట్‌లో దొరికే అన్ని పానీయాలతో పోలిస్తే నీరా ఎంతో శ్రేష్టమైనది. అమృత ప్రదాయినిగా ప్రజలు భావిస్తారు. గీత కార్మికుల ఆధ్వర్యంలో సేకరించే స్వచ్ఛమైన తాటి, ఈత కల్లును సూర్యోదయానికి ముందే సేకరించి నీరా కేంద్రానికి తరలించి అక్కడ ఉన్న మిషనరీల ద్వారా ప్రాసెసింగ్ చేసి ఎలాంటి కల్తీకి ఆస్కారాలు లేకుండా స్వచ్ఛమైన నీరాను ప్రత్యేకంగా తయారుచేసి విక్రయాలు చేపడుతారు. నీరాకు మన దేశంతో పాటుగా ఇతర దేశా ల్లో ఎంతో డిమాండ్ ఉన్నది. అంతటి ప్రాధాన్యత కలిగిన నీరా ఉత్పత్తి



కేంద్రాన్ని ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.పాడవుతున్న సామగ్రి బీఆర్ఎస్ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమం, ఆర్థిక ఎదుగుదలను కాంక్షించి ఏర్పాటు చేసిన నీరా కేంద్రంలో కోట్ల రూపాయలతో నీరా ప్రాసెసింగ్ యూనిట్‌కు సంబంధించిన యంత్రాలను సమకూర్చింది. అప్పట్లో అనివార్య కారణాలతో ప్రారంభానికి నోచుకోని నీరా ప్రాసెసింగ్ యూనిట్‌కు కాం గ్రెస్ పాలనలో గ్రహణం పట్టింది. కేంద్రంలోని మిషనరీ పాడయ్యే పరిస్థితులు నెలకొన్నారు.తక్షణమే ప్రారంభించాలి నందనంలో గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలి. రూ. 7కోట్లతో నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో జరిగినా ఇప్పటికీ ప్రారంభించకపోవడం దురదృష్టకరం. కల్లుగీత కార్మిక సంఘం పోరాట ఫలితంగా గతంలో నందనంలో నీరా ప్రాజెక్ట ఏర్పాటు చేసింది. గీత కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపే బృహత్తర పథకం ఇది.ఉపాధి అవకాశాలు మెరుగునీరా కేంద్రం ఏర్పాటుతో ఉద్యోగ, ఉపా ధి అవకాశాలు మెరుగుపడుతాయి. గీత కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నీరా కేంద్రం ఏర్పాటు చర్యలు చేపట్టింది. గీత కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా ఉపయుక్తంగా ఉన్న నీరా కేంద్రాన్ని అన్ని హంగులతో ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకురావాలి.

# ఎమ్మెల్యే ఇంట్లో వ్యక్తి అనుమానాస్పద మృతి!

**యాదగిరిగుట్ట-నవభూమి:**ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వగ్రామం సైదాపురానికి చెందిన రజక కులస్తుడు గంధమల్ల రవి(37), అతడి భార్య నవిత, ఇద్దరు కూతుళ్లతో కలిసి యాదగిరిగుట్ట లోని ఎమ్మెల్యే అయిలయ్య ఇంట్లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఒక కూతురిని హాస్టల్లో ఉంచారు. ఈ క్రమంలో తీవ్ర మనోవేదనకు గురైన రవి మద్యానికి బానిసయ్యాడు. నెల క్రితం మద్యం సేవించి ఇంటికి వచ్చిన రవిని ఎమ్మెల్యే భార్య మందలించినట్లు సమాచారం. దీంతో మాట మాట పెరగడంతో తీవ్ర ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే రవిపై చేయి చేసుకున్నట్లు తెలుస్తున్నది. దీంతో అతడు అప్పుడే నెయిల్ పెయింట్ తాగి ఆత్మహత్యాయత్నం చేయగా, భువనగిరి ప్రభుత్వ దవాఖానలో చికిత్స చేయించగా ప్రాణాలతో బయటపడ్డాడని, ఈ విషయం ఎక్కడా తెలియకుండా జాగ్రత్తపడినట్లు సమాచారం.ఎమ్మెల్యే ఇంట్లోనే ఆత్మహత్య ఎందుకు? రవి రెండ్రోజుల క్రితం సైదాపురంలోని సొంత ఇంట్లోనే ఉన్నాడు. అక్కడ ఎవరూ ఉండరు. ఒకవేళ ఆత్మహత్య చేసుకోవాలనుకుంటే అక్కడే చేసుకోవచ్చు. కానీ, రెండ్రోజుల తర్వాత ఎమ్మెల్యే అయిలయ్య ఇంటికి వచ్చి మరీ ఉరి వేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని సైదాపురం గ్రామస్తులు పేర్కొంటున్నారు. రవి ఆత్మహత్యకు ముందు ఏం జరిగింది? సొంత ఊరు, ఇల్లు వదిలి ఎమ్మెల్యే ఇంట్లోకి వచ్చి ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చింది అని అనుమానిస్తున్నారు. ఇదిలా ఉండగా, శు క్రవారం రాత్రి ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు హుటాహుటిన మృతదేహాన్ని భువనగిరి జిల్లా దవాఖానకు తరలించడం గమనార్హం.

**బ్యాంకు రుణం కట్టలేకే..:** సీఐమూడేండ్ల క్రితం ఓ ప్రైవేట్ బ్యాంకులో తీసుకున్న రుణం కట్టే పరిస్థితి లేకనే మనస్తాపానికి గురైన గంధమల్ల రవి ఆత్మహత్యకు పాల్పడినట్లు పట్టణ సీఐ భాస్కర్ వెల్లడించారు. బ్యాంకు సిబ్బంది లీగల్ నోటీసులు జారీ చేశారని, ఇంటికి వచ్చి తాళం వేస్తామని బెదిరించడంతో 15 రోజులుగా మద్యం సేవిస్తున్నాడని తెలిపారు. సైదాపురంలోనూ అప్పులు ఉన్నాయని, దీంతో ఆవేదన



చెందిన రవి శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఆత్మహత్యకు పాల్పడిన్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలోనే దవాఖానకు తరలించి పోస్టుమార్టం నిర్వహించినట్లు చెప్పారు. మృతుడి భార్య నవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మృతుడి భార్య స్పందిస్తూ.. ఆర్థిక ఇబ్బందులతోనే రవి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది.హత్య కేసు నమోదు చేయాలి: కర్రెఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంట్లో పనిచేసే గంధమల్ల రవి మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పేర్కొన్నారు.

శనివారం పట్టణంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ఇది హత్యనా? లేక ఆత్మహత్యనా? అనేది తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యే కారణమని ఆరోపించారు. ఎమ్మెల్యే అయిలయ్యపై హత్య కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బ్యాంకు రుణం తీసుకుని కట్టలేక, బ్యాంకు సిబ్బంది ఇబ్బందులు పెడితే ఆత్మహత్యకు పాల్పడిన్నట్లు చెబుతూ తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రాత్రికి రాత్రే మృతదేహాన్ని భువనగిరికి తరలించి పోస్టుమార్టం నిర్వహించడం అనుమానంగా ఉందన్నారు.

## మంచి విత్తనాలతోనే అధిక దిగుబడి



**హుజూరాబాద్-నవభూమి :**వానాకాలంలో అధిక దిగుబడి సాధించాలంటే మంచి విత్తనాలను రైతులు ఎంపిక చేసుకోవాలి. వాతావరణం, నేల స్వభావాన్ని బట్టి విత్తనాలను నాటాలి. వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే చీడపీడలు, తెగుళ్లు ఆశించడం వల్ల పంట నష్టం జరుగుతుంది. దీన్ని గమనించి రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలి. ఎరువుల దుకాణాల నుంచి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పకుండా బిల్లును తీసుకోవాలి. విత్తనాల్లో ఏమైనా సమస్యలుంటే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది.ఫ తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులు ఎరువుల దుకాణాలకు వెళ్లినప్పుడు సరైన సీలుతో ఉన్న విత్తనాలనే కొనుగోలు చేయాలి. విత్తన సంచులపై విత్తన రకం, లాట్ నంబర్, గడువు తేదీ, తదితర వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు బిల్లు తప్పకుండా తీసుకొని షాపు యజమాని సంతకం తప్పకుండా ఉండేలా చూసుకోవాలి. విత్తన రకం, మొలకెత్తే స్వభావం, జన్యుపర నాణ్యత వివరాలు లేబుల్ మీద ఉంటేనే కొనుగోలు చేయాలి. రైతులు ఇంటి వద్దనే విత్తన మొలెకెత్తే శాతాన్ని పరీక్షించుకున్న తర్వాతనే దుక్కులు, పొలాల్లో విత్తుకోవాలి. విత్తనాల్లో ఏమైనా లోపాలు ఉంటే దుకాణదారుడి వద్దకు వెళ్లి అడగాలి. సరైన సమాధానం ఇవ్వకుంటే వ్యవసాయాధికారులకు ఫిర్యాదు చేయాలి. పంటలకు నష్టం జరిగితే దుకాణదారుడు ఇచ్చిన బిల్లే కీలకంగా మారుతుంది. విత్తనాలు కొనుగోలు చేసిన బిల్లులను పంట పూర్తయ్యే వరకు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి. సీల్ లేని విత్తనాలను కొనుగోలు చేయవద్దు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు బరువును కూడా సరి చూసుకోవాలి. బీజీ-3 విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి.రైతులు మార్కెట్లో బీజీ-3 విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి. బీజీ-3 విత్తనాలను ప్రభుత్వం నిషేధించింది. గ్రామాల్లో ఎవరైనా బీజీ-3 విత్తనాలు అమ్మితే కొనుగోలు చేయవద్దు. ఇప్పటికే గ్రామాల్లో వ్యవసాయాధికారులు బీజీ-3 విత్తనాలు వాడవద్దని అవగాహన కల్పించారు. దీంతో రైతులు పెద్దగా బీజీ-3 విత్తనాలపై ఆసక్తి చూపడం లేదు.

## పునర్విభజనలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**కరీంనగర్-నవభూమి:** డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ హెచ్చరించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కలిసి ఆయన శనివారం పర్యటించారు. డివిజన్ల పునర్విభజనపై వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో ఆయన విచారణ జరిపారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పురపాలక శాఖ నిబంధనల ప్రకారం ఫీల్డ్ లెవల్‌లో పరిశీలించి పారదర్శకంగా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఫిర్యాదులను పరిశీలించాలని ఆదేశించారు. బిల్ కలెక్టర్లు ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్లలో ఇంటి నంబర్లు తప్పిపోకుండా సరైన వివరాలను అందించాలన్నారు. ఇంటి నంబర్లలో తప్పిదాలు జరిగితే సంబంధిత బిల్ కలెక్టర్లు, ఆర్ఐలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ కమ్యూనిటీ ప్రజలకు అన్యాయం జరగకుండా పారదర్శకంగా డివిజన్ల పునర్విభజన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీసీపీ బషీరొద్దీన్, ఏసీపీలు శ్రీధర్, వేణు, టీపీఎస్‌లు రాజ్‌కుమార్, తేజస్విని, సంధ్య, ఆర్‌వో భూమానందం, ఆర్ఐలు విజయలక్ష్మి, కిష్టయ్య, హిదాయుత్లా, సూపరింటెండెంట్ సంజీవ్, టీజీవోలు సాయిచరణ్, ఖాదర్, నదియా, సాయికిరణ్, నవీన్ పాల్గొన్నారు.

## మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలి

**భగత్‌నగర్-నవభూమి::** మానేరు రివర్ ఫ్రంట్ అవినీతిపై విజిలెన్స్ విచారణ చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఐ శ్రేణులతో కలిసి ఆయన మానేరు రివర్ ఫ్రంట్ పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రివర్‌ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి పనుల అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అట్టహాసంగా చేపట్టిన మానేరురివర్ ఫ్రంట్, తీగల వంతెన నిర్మాణ పనుల్లో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో గంగుల కమలాకర్ నేతృత్వంలో జరిగిన పనులు పూర్తిగా అవినీతిమయమై లోపభూయిష్టంగా జరిగాయన్నారు. చెక్ డ్యాంలు నాణ్యత లోపంతో నిర్మించడంతో వర్షాలకు కొట్టుకు పోయాయన్నారు. తీగలవంతెన పనులను హడావుడిగా ప్రారంభించారన్నారు. ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. లేకపోతే సీపీఐ పక్షాన ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రి వెంకటస్వామి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కిన్నెర మల్లవ్వ, పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, కటికరెడ్డి బుచ్చన్నయాదవ్, కసిరెడ్డి మణికంఠరెడ్డి, బండ రాజిరెడ్డి, కంది రవీందర్‌రెడ్డి, మచ్చ రమేష్, బ్రామండ్లపల్లి యుగేందర్, గామినేనని సత్తయ్య, నగునూరి రమేష్, కూనరవి, చెంచల మురళి, మామిడిపల్లి హేమంత్‌కుమార్, సందీప్‌రెడ్డి పాల్గొన్నారు.